TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల

రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి...

అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 1 | సంచిక :122 | prajadivvs57@gmail. com | గురువారం19, మార్చి 2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 4 | వెల : 3/-

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

దివ్యాంగ శక్తి పథకం ప్రారంభించిన సిఎం

12.75 లక్షల మందికి లబ్ది చేకూరుతుందని వెల్లడి




దివ్యాంగ శక్తి పథకం ద్వారా లక్షల మందికి మేలు జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల గౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. బుధవారం ..మిగతా 2లో

పోలవరం పూర్తికి ముందే..

## నిర్వాసితులకు న్యాయం

2

పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి

ముంపు గ్రామాల నిర్వాసితులతో చంద్రబాబు ముఖాముఖి

నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కు అందజేసిన బాబు

# అన్నా అనే పదానికి జగన్ ఓ కళంకం

ఐదేళ్లలో ఎందుకు దోషులను పట్టుకునే ప్రయత్నం చేయలేదు

కడప ఎంపి సీటు కోసమే వివేకా హత్యజరిగింది

పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాలనలో జగన్ ఎందుకు ఈ కేసును తేల్చలేక పోయారని అన్నారు. దీనికి ఎందుకు న్యాయం చేయలేదని నిలదీసారు. బుధవారం విశాఖపట్నంలో షర్మిల పర్యటించి, పలు కార్యక్రమాల్లో ..మిగతా 2లో



## గడ్కరీతో రాహుల్, ప్రియాంకల భేటీ

బస్ అండ్ ట్రక్ డ్రైవర్స్ సమస్యలపై చర్చ

కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా బుధవారంనాడు పార్లమెంటు హౌస్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలుసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన బస్ అండ్ ట్రక బాడీ బిల్డర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. బస్ అండ్ ట్రక బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ..మిగతా 2లో



## ఢిల్లీలో అగ్ని ప్రమాదం

తొమ్మిది మంది దుర్మరణం

రామ్ చౌక్ మార్కెట్‌లో నాలుగు అంతస్తుల భవనంలో ప్రమాదం 2

# కెసిఆర్ గైర్హాజరుపై అసెంబ్లీలో చర్చ జరగాలి

అధికారం అహంకారం తప్ప ప్రజల సమస్యలపై సోయిలేని బిఆర్ఎస్

బిఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా భావిస్తున్న కెసిఆర్


నేటి వరకు కోటి ఆరు లక్షల జీతం తీసుకున్న కెసిఆర్

కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి

ఏఐ నేపథ్యంలో లక్షలాదిమంది భవిష్యత్తుకు ప్రణాళికలు

రాజరికం పోయినా రాచరికం పోకడలను వదులుకొని కెసిఆర్

గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం



గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా రాజ్యాలు పోయినా రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నపడు అదే అహంకార ధోరణి లేనపడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు ..మిగతా 2లో



## రాజ్యసభలో 59 మంది రిటైర్డ్

ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

రాజ్యసభ ఓ ఓపెన్ యూనివర్సిటీ

సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం

రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యుల వీడ్కోలులో ప్రధాని

రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు. రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ..మిగతా 2లో




16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుకు....

# లక్షన్నర కోట్లు ఎందుకు

దోపిడీయే లక్ష్యంగా మూసి ప్రక్షాళన

డిపిఆర్, ప్రణాళిక లేకుండా ప్రక్షాళన సాధ్యమేనా

అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై నిలదీసిన కెటిఆర్



మూసీ నది ప్రక్షాళనకు తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని, అయితే ప్రభుత్వం మూసీ ప్రాజెక్ట పేరుతో లక్షన్నర కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నందున దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధ వారం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అసెంబ్లీలో మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్ సభ్యులు అడిగిన ప్రశ్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దాటవేసే ధోరణిలో సమాధానం ఇవ్వడంపై కేటీఆర్ మండిపడ్డారు. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ప్రణాళికలు లేవని విమర్శించారు. మూసీ ..మిగతా 2లో

## కాంగ్రెస్ సర్కార్‌ను ఆడిస్తున్న అధికారులు

2

కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్న ఐపిఎస్ నర్సింహారెడ్డి

మీడియా చిట్‌చాట్‌లో కెటిఆర్ విమర్శలు



## హర్మూజ్ జలసంధిపై యూఎస్ బాంబుల వర్షం

ఐదు వేల పౌండ్ల డీప్ పెనెట్రేటర్ బాంబుల ప్రయోగం

అమెరికా తీరుపై మండిపడుతున్న ఇరాన్

రైతు ఉత్సవాలకు

# ముస్తాబవుతున్న నర్మెట్ట

2న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

నేడు ప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల

22 వరకు కొనసాగునున్న రైతు ఉత్సవం



రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ..మిగతా 2లో




## రాజాసింగ్‌ను చంపేస్తామని బెదిరింపులు

2



# కెసిఆర్ గైర్హాజరుపై అసెంబ్లీలో చర్చ జరగాలి

**మొదటి పేజీ తరువాయి...**
సలహాలు వస్వాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శు భాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాదా సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉంటున్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటి 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయి హైటెక్ సిటీని పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐ ద్వారా లక్షలాది ఉ ద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది. సవాళ్లను ఎదుర్కోవడం విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టాం' అని సీఎం అన్నారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెపకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు.

## పోలవరం పూర్తికి ముందే..... నిర్వాసితులకు న్యాయం

పోలవరం ప్రాజెక్ట నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా రూ.226.6 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్టను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట పూర్తికి మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉ ందని.. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రాజెక్ట రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణానికి రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇపడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టామన్నారు. 6 -7 ఏళ్ల పాటు ప్రాజెక్ట ఆలస్యమై పోయిందని ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రాజాసింగ్‌ను చంపేస్తామని బెదిరింపులు

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు ప్రాణహాని తలపెట్టేలా బెదిరింపు లేఖ రావడం భాగ్యనగరంలో తీవ్ర కలకలం రేపుతోంది. గతంలో కూడా ఆయనకు పలుమార్లు అంతర్జాతీయ నంబర్ల నుంచి, సోషల్ మీడియా ద్వారా బెదిరింపులు వచ్చినప్పటికీ, ఈసారి ఈనెల 27 స్పష్టంగా పేర్కొంటూ లేఖ రావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈనెల 27వ తేదీలోగా రాజాసింగ్‌ను చంపేస్తామంటూ ఆగంతకులు ఆ లేఖలో హెచ్చరించినట్లు సమాచారం. ఇటీవల ఆయన చేసిన ప్రసంగాలతోనే ఈ బెదిరింపులకు దిగినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజాసింగ్ చుట్టూ భారీ భద్రత ఉన్నప్పటికీ, ఇలాంటి లేఖలు రావడం ఆయన అనుచరుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ లేఖ అందిన వెంటనే రాజాసింగ్ కార్యాలయ ప్రతినిధులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ లేఖ ఎక్కడి నుంచి వచ్చింది ఎవరు పంపారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్ నివాసం, ఆయన వెళ్లే ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసే అవకాశం ఉంది.

## రైతు ఉత్సవాలకు ముస్తాబవుతున్న నర్మెట్ట

**మొదటి పేజీ తరువాయి...**
ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉ త్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక వెంకటస్వామిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు, ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి. బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్‌లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖీ చర్చించే ప్రత్యేక వేదికను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది. రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. నెల 22న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి

## రాజ్యసభలో 59 మంది రిటైర్డ్

**మొదటి పేజీ తరువాయి...**
ఉండదని ప్రధాని మోదీ అన్నారు.ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.,దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విభేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ పక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం, రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉ ద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు. దేవెగౌడ 1996 లోకసభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది. కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసు కున్నారు. అయితే పవార్, తిరుచ్చి శివ తిరిగి రాజ్యసభకు రాబోతున్నారు. ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలేపై కూడా ఛలోక్తులు విసిరారు. 'ఆయన ఎప్పుడు తన కవితల్లో మోదీని పొగుడుతుంటారు. ఆయనకు మరే ఇతర కవితలు తెలియవేమో' అంటూ చమత్కరించారు.

## ఢిల్లీలో అగ్ని ప్రమాదం తొమ్మిది మంది దుర్మరణం

ఢిల్లీలోని పాలెంలో అగ్నిప్రమాదం జరిగిన ఘటనలో 9 మంది మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. రామ్ చౌక మార్కెట్‌లో ఉన్న 4 అంతస్తుల భవనంలో ఉదయం 7 గంటలకు అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ఆ సమయంలో చాలా మంది నిద్రలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ భవనం బేస్మెంట్, గ్రౌండ్‌ఎ-లోర్‌లో బట్టల దుకాణంతో పాటు కాస్మెటిక్స షోరూం కూడా ఉన్నది. అయితే బిల్డింగ్‌లోని టాప్ రెండు ఫోర్లలో ఆ ఇంటి యజమానులు ఉ ంటున్నారు. అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిని ప్రవేశ్, కమాల్, ఆశు, లాడో, హిమాన్షి, దీపికతో పాటు ముగ్గురు మైనర్ బాలికలు ఉ న్నారు. అనిల్, సచిన్‌తో పాటు మరో రెండు ఏళ్ల అమ్మాయి గాయపడ్డారు. ప్రస్తుతం వారికి చికిత్స కొనసాగుతోంది. పాలంకు చెందిన పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీ అగ్నిమాపక సిబ్బందితో పాటు పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బిల్డింగ్ ఓనర్‌ను రాజేంద్ర కశ్యప్‌గా గుర్తించారు. కుటుంబసభ్యులు బిల్డింగ్‌లోని రెండో, మూడో ఫ్లోర్లలో నివసిస్తున్నారు. 20 ఫైర్ టెండర్లు, 11 సీఏటీఎస్ అంబులెన్సులు, బీఎస్‌ఈఎస్ , ఎయిర్ ఫోర్స్ పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఫోరెన్సిక బృందం చేరుకున్నది. స్థానిక పోలీసులు ఘటనపై విచారణ చేస్తున్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

**మొదటి పేజీ తరువాయి...**
దివ్యాంగ శక్తి పథకాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి పథకంపై లబ్ధిదారులతో సీఎం మాట్లాడారు. ప్రజాసంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు వివరించారు. ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం తనకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోందని చెపకొచ్చారు. తాను, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో ప్రయాణించటం ఆనందంగా ఉందని చంద్రబాబు అన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వారని తెలిపారు. గతంలో 'చేయూత' కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని ప్రస్తావించారు. ట్రైసైకిళ్లతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లను అందించామని గుర్తుచేశారు. రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నామని స్పష్టం చేశారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉ ండే దివ్యాంగులకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది పింఛన్ల కోసం రూ.33 వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో ఇపడు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎలాంటి ఛార్జీలు లేకుండా ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. ఈ సౌకర్యం ద్వారా నెలకు ఒక్కొక్కరికీ రూ.2 వేల దాకా దివ్యాంగులకు ఆదా అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెపకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెపకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మహిళల స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయని ప్రస్తావించారు. దివ్యాంగ సమస్యలపై పోరాటాలు చేసే మందకృష్ణ మాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్‌ను ఆడిస్తున్న అధికారులు

ప్రభుత్వ అధికారులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాన్ని సర్కస్‌లా నడిపిస్తున్నారని.. అధికారులు రింగ్ మాస్టర్లుగా తయారయ్యారని అన్నారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ అధికారి, ఐఏఎస్ నర్సింహారెడ్డి కాంగ్రెస్ లీడర్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మూసీ ప్రాజెక్టను ఆరు నూరైనా పూర్తి చేసి తీరుతామని అనడానికి నువ్వెవరివి' అని ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ప్రభు త్వాన్ని తపడు పనులకు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. 'కుక్క తోకను ఊపట్లేదు.. తోకే కుక్కను ఊపుతున్నట్లుంది అధికారులు, మంత్రుల తీరు' అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇంకా కేటీఆర్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై విరుచుకుపడ్డారు. 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని భట్టి సభలో చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 'అది నిజమని నిరూపిస్తే రాజీనామా చేస్తాను.. నేను ఇప్పటికీ ఆ మాటకు కట్టుబడి ఉన్నాను' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టపై సభలో మంత్రి పచ్చి అబద్దాలు మాట్లాడారని మండిపడ్డారు. మూసీ ప్రాజెక్టకు సంబంధించిన డీపీఆర్‌ను అసెంబ్లీలో పెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

## 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు ఎందుకు

**మొదటి పేజీ తరువాయి...**
ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు.లక్షన్నర కోట్ల దోపిడీకి మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో బుధవారం జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. మూసీ ప్రాజెక్టు కోసం రుణం మంజూరైందని గతంతో మంత్రి చెప్పారని తెలిపారు. డీపీఆర్ కూడా సబ్మిట్ చేయలేదని అపడు ఏడీబీ చెప్పిందని పేర్కొన్నారు. రుణం మంజూరు కాలేదని ఈ నెల 11వ తేదీన ఏడీబీ లేఖ ఇచ్చిందన్నారు. డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని గతంతో ప్రభుత్వం చెప్పిందని గుర్తుచేశారు. 18 నెలలు పడుతుందన్న డీపీఆర్ రెండు నెలల్లో ఎలా వచ్చిందని ప్రశ్నించారు.మూసీ ప్రాజెక్టు మొదటి ఫేజ్ తర్వాత ఎన్ని ఫేజులు ఉంటాయని కేటీఆర్ అడిగారు. మూసీ ప్రాజెక్టుకు ఎన్ని ఫేజులు ఉన్నాయని ప్రశ్నించారు. రూ.16వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టు లక్షన్నర కోట్లు ఎందుకు అని నిలదీశారు. మూసీ ప్రాజెక్టులో బఫర్ జోన్ ఎంత అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుతో వేలాది మంది నష్టపోతున్నారని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతో రేవంత్ సర్కార్ గృహ మేధ యాగం చేస్తోందని మండిపడ్డారు. బ్లాక లిస్ట్ చేసిన కంపెనీలకు కాంట్రాక్టు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. డీపీఆర్ లేకుండా హడావిడిగా ఇళ్లు ఎందుకు కూలుస్తున్నారని అడిగారు. కేటీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన ప్రభుత్వం దాటవేసే ధోరణిలో వ్యవహరించింది. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. మూసీపై రేవంత్ సర్కార్ తీరుకు నిరసన తెలిపారు. ముఖ్యంగా డీపీఆర్ తయారీ, ఇళ్ల కూల్చివేతలు, భూసేకరణ, ప్రాజెక్ట వ్యయం పెంపు, అలాగే ప్రభుత్వం చేస్తున్న విభిన్న ప్రకటనలలో ఉన్న విరుద్ధతలను ఎత్తిచూపుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, సుధీర్ రెడ్డి, కాలేరు వెంకటేష్, బండారు లక్ష్మారెడ్డి కలిసి మూసీ ప్రాజెక్టుపై అనేక సందేహాలను వ్యక్తం చేశారు. మొత్తం 16 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును లక్షన్నర కోట్లకు పెంచడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఒకవైపు లక్షన్నర కోట్లు అంటుండగా, సభలో మాత్రం నాలుగు, ఐదు వేల కోట్లు అని చెప్పడం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు.

## ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఖతీబ్ హతం

సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణం తర్వాత ఇరాన్‌కు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. టెహ్రాన్‌పై రాత్రికి రాత్రి జరిపిన దాడుల్లో ఇరాన్ ఇంటెలిజెన్స్ మంత్రి ఇస్మాయిల్ ఖతీబ్ మృతి చెందినట్టు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయిల్ కట్జ్ బుధవారం నాడు ప్రకటించారు. ఇరాన్ సీనియర్ అధికారులను ఎవరినైనా సరే ఎలాంటి అదనపు అనుమతులు అవసరం లేకుండా మట్టుబెట్టాలని మిలిటరీకి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్వేచ్ఛనిచ్చినట్టు ఆయన తెలిపారు. అయితే ఇస్మాయిల్ ఖతీబ్ మృతికి వార్తలను ఇరాన్ ఇంకా ధ్రువీకరించలేదు. కాగా, ఇస్మాయిల్ ఖతీబ్ మృతికి ఒక రోజు ముందే ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ చీఫ్ అలీ లారిజానీ సైతం ఇజ్రాయెల్ దాడుల్లో మరణించారు. ఆయనతో పాటు ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కోర్(ఐఆర్‌జీసీ) పారామిలిటరీ దళం 'బసిజ్ ఫోర్స్' కమాండర్ గోలం రెజా సోలేమానీ, పెద్ద సంఖ్యలో మిలిటరీ ఉన్నతాధికారులు తమ దాడుల్లో మృతిచెందినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఆదేశంలోని 100 టార్గెట్లను లక్ష్యంగా చేసుకున్నట్టు ఇరాన్ తెలిపింది. ఉద్రిక్తతలను తగ్గించే ప్రతిపాదనను ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ తోసిపుచ్చారు. శాంతికి ఇది సమయం కాదని, ఓటమిని అంగీకరించి నష్టపరిహారం ఇచ్చేంతవరకూ అమెరికా, ఇజ్రాయెల్‌తో శాంతి కుదరదని చెప్పారు.

## ఏపీలో రూ.70,232 కోట్లతో రైల్వే పనులు

త్వరలో విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. విశాఖ రైల్వే జోన్‌పై ఆయన పార్లమెంట్‌లో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకాలు పూర్తయ్యాయని వెల్లడించారు. జోన్ ప్రధాన కార్యాలయ భవనం పునాది పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు లైన్‌కు రూ.2,047 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఏపీలో రూ.70,232 కోట్లతో రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయని వివరించారు. జోన్ కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీఎంఆర్‌డిఏ భవనం 'ది డెక' సిద్ధమైందని అన్నారు. త్వరలోనే అక్కడి నుంచే పాలన జరుగుతుందని చెపకొచ్చారు. రైల్వేజోన్ కోసం జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారుల నియామకం పూర్తి చేస్తామని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. 2009-2014 మధ్య సగటున రూ. 886 కోట్లు ఉంటే, 2025- 26లో ఆంధ్రప్రదేశ్‌కు రికార్డు స్థాయిలో రూ.9,417 కోట్ల కేటాయింపులు జరిగాయని స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రైల్వేట్రాక నిర్మాణ వేగం రెట్టింపు అయిందని వివరించారు. ప్రతి ఏటా సగటున 143 కిలోమీటర్ల మేర కొత్త ట్రాక పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఎర్రుపాలెం - అమరావతి - నంబూరు కొత్త రైల్వేలైన్ (57 కిలోమీటర్ల) కోసం రూ. 2047 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ప్రస్తుతం భూసేకరణ పక్రియ ప్రారంభమైందన్నారు. ఏపీలో ప్రస్తుతం రూ. 70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు (కొత్త లైన్లు, డబ్లింగ్) పనులు కొనసాగుతున్నాయని చెపకొచ్చారు. విజయవాడ - గూడూరు మూడవ రైల్వేలైన్, గుంతకల్ - గుంటూరు డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వివరించారు.

## గడ్కరీతో రాహుల్, ప్రియాంకల భేటీ

**మొదటి పేజీ తరువాయి...**
ప్రతినిధులు కూడా ఈ సమావే శంలో పాల్గొన్నారు. దీనికి ముందు, స్మాల్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రతినిధి బృందం సభ్యులు రాహుల్ గాంధీ కలుసుకున్నారు. సవరించిన నిబంధనల వల్ల ధరలు, లైసెన్సులు పొందడంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. నూతన రెగ్యులేటరీ ప్రమాణాలు, హెచ్చు ఫీజుల వల్ల తాము వ్యాపారాలను మానుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని, ఇందువల్ల తామ జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుందని వివరించారు. గడ్కరితో సమావేశానంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ లైసెన్స్ పక్రియ ఖరీదైన వ్యవహారంగా మారడం, కాలహరణం జరుగుతుండటం వంటివి చోటు చేసుకుంటున్నాయని, ఈ విషయాన్ని గడ్కరి దృష్టికి తెచ్చామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని గడ్కరి హామీ ఇచ్చినట్టు తెలిపారు.

## అన్నా అనే పదానికి జగన్ ఓ కళంకం

**మొదటి పేజీ తరువాయి...**
పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడారు. కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి, వివేకా కుమార్తె సునీత మీద చేసిన వ్యాఖ్యలకు తాను చాలా బాధపడ్డానని అన్నారు. వివేకాకు గుండెపోటు వచ్చిందని సునీతనే చెప్పారని.. అవినాశ్‌రెడ్డి మాట్లాడటం చాలా దారుణమని అన్నారు. అవినాశ్‌రెడ్డికి పలుకుబడి, డబ్బు ఉందని, ఎన్ని తపలు చేసిన తప్పించుకోవచ్చని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. సోషల్ మీడియాను చేతిలో పెట్టుకుని వ్యక్తిత్వ హననం చేయాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. వివేకానంద గుండెపోటుతో చనిపోయారని సాక్షి మీడియాలోనే మొదటగా ప్రచారం చేశారని షర్మిల ప్రస్తావించారు. స్థానికంగా ఉన్న అవినాశ్‌రెడ్డి, సాక్షి యజమాని భారతిరెడ్డి ఎందుకు గుండెపోటని ప్రచారం చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ హత్య ముమ్మాటికీ కడప ఎంపీ టిక్కెట్టు విషయంలోనే జరిగిందని చెపకొచ్చారు. ఈ విషయంపై వివేకానంద స్వయంగా తనతో చర్చించారని తెలిపారు. అవినాశ్‌రెడ్డికి టిక్కెట్టు ఇస్తే, వివేకానంద సపోర్ట్ చేశారని గుర్తుచేశారు. ఎప్పటికైనా వివేకానంద బతికి ఉంటే, తనకు ఇబ్బంది అవుతుందనే కారణంతోనే అవినాశ్‌రెడ్డి ఈ హత్య చేశారని ఆరోపించారు. వివేకా హత్య కేసులో మొదటగా సీబీఐ విచారణ కావాలని జగన్ అన్నారని, ఆ తర్వాత వద్దని కూడా ఆయనే చెప్పారని తెలిపారు. వివేకా కేసును సిట్ అధికారులతో విచారణ చేయిస్తే సరిపోతుందని జగన్ చెప్పారని అన్నారు. ఈ కేసులో సీబీఐ అన్ని ఆధారాలను సేకరించిందని, ప్రధానంగా అవినాశ్‌రెడ్డి పేరును ప్రస్తావించిందని తెలిపారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ఎందుకు ఒక్క ఆధారం కూడా బయటపెట్టలేక పోయారని ప్రశ్నల వర్షం కురిపించారు. సునీతారెడ్డి చంద్రబాబు కోసం పనిచేస్తున్నారని చెబుతూ అవినాశ్‌రెడ్డిని కాపాడుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని షర్మిల అన్నారు. సునీతకు ప్రాణహాని ఉందని, అయినా ఆమె పోరాటం చేస్తున్నారని చెపకొచ్చారు. తన తండ్రి హత్య వెనుక ఉన్న నిజాన్ని బయటకు తీసుకురావాలని సునీత పోరాటం చేస్తున్నారని అన్నారు. 'జగన్ అన్నకు కూసింతైనా కనికరం లేదా.. ఇలాంటి అన్న ఉంటే శత్రువులు అనవసరం.. అన్నా అనే పదానికే ఆయనో కళంకం. జగన్ మోహన్‌రెడ్డి బాధితులపట్ల కాకుండా నిందితులపట్ల నిలబడ్డారనే విషయం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తెలిస్తే ఎంతగానో బాధపడేవారు. వివేకా హత్య కేసులో న్యాయం కోసమే చంద్రబాబును కలిశారని, నిరంతరం పోరాటం సాగిస్తున్నారని, కానీ న్యాయం మాత్రం జరగట్లేదని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

## హార్మూజ్ జలసంధిపై యూఎస్ బాంబుల వర్షం

హార్మూజ్ జలసంధిని మళ్లీ ప్రారంభించేందుకు అమెరికా సైన్యం భారీ సైనిక చర్యకు దిగింది. ఇరాన్ తీరప్రాంతంలో ఉన్న కఠిన రక్షణ గల మిస్సైల్ స్థావరాలపై 5 వేల పౌండ్ల డీప్ పెనెట్రే టర్ బాంబులను వరుసగా ప్రయోగించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఈ స్థావరాల్లో ఉన్న యాంటీ షిప్ క్రూజ్ మిస్సైళ్లు హార్మూజ్ మార్గంలో ప్రయాణించే అంతర్జాతీయ నౌకలకు పెద్ద ముపగా మా రినట్లు తెలిపింది. ఈ దాడులతో ఆ ముప్పును నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. అమెరికా ఇజ్రాయెల్ యుద్ధా నికి ప్రతిగా ఇరాన్ హార్మూజ్ జలసంధిని మూసి వేయడంతో ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదో వంతు ప్రభావితమైంది. అనేక దేశాలకు చెందిన చమురు నౌకలు అక్కడే నిలి చిపోవడంతో సముద్ర రవాణా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లలో ఇంధన ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ పరిణామాల మధ్య హార్మూజ్ భద్రత కోసం సహకరించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మిత్ర దేశాలను కోరినా పెద్దగా స్పందన రాలేదు. నాటో దేశాలు కూడా సైనిక సహాయం విషయంలో వెనుకంజ వేశాయి. 'మేము ఎంతోసహాయం చేసినప్పటికీ మాకు మద్దతు రావడం లేదు' అంటూ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- గంభీరావుపేట సీహెచ్ సీని పరిశీలించిన కలెక్టర్**





**సిరిసిల్ల, మార్చి -18 ప్రజా దివాస్** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీ హెచ్ సీ)లో కలెక్టర్ బుధవారం పరిశీలించారు. పలువురు రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో ఏ ఏ సేవలు అందుబాటులో ఉన్నాయో వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్ పేషెంట్ వార్డులు, మందులు ఇచ్చే గది, స్టోర్ రూమ్, వ్యాక్సినేషన్ గది, ఎక్స్ రే గది, యునాని హాస్పిటల్, ఆసుపత్రి ఆవరణ అంతా పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని ఎంపీడీఓకు సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన మరమ్మత్తు పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలోటీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా వైద్య అధికారి రజిత, డీసీ హెచ్ ఎస్ రవీందర్, సర్పంచ్ మల్లుగారి పద్మ, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, డాక్టర్ సృజన్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలి

**వ్యవసాయం, విద్య, గృహ నిర్మాణం, మహిళా సంఘాలకు, ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలకు రుణాలు మంజూరు చేయాలిడిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల, మార్చి - 18 ప్రజా దివాస్** జిల్లాలోని అన్ని బ్యాంకులు ప్రభుత్వ లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశాన్ని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం నిర్వహించారు. ముందుగా వ్యవసాయ, గృహ, విద్య రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్వానిధి అమలు, పురోగతి పై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలోని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యవసాయ, విద్య, ఇతర రుణాల లక్ష్యం 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలకు రుణం ఇవ్వాలని ఆదేశించారు. బ్యాంక్ ల్లో వినియోగంలో లేని ప్రభుత్వ ఖాతాల వివరాలు తెలుపాలని, కేవైసీ అప్డేట్ చేయించాలని సూచించారు. ఆర్ సేథీ ఆధ్వర్యంలో ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారో ఆరా తీశారు. వివిధ శాఖలు, పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇవ్వాలని, స్వయం ఉపాధి పొందేలా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు ఇస్తున్న రుణాలపై సమీక్ష చేశారు. మహిళలు తీసుకుంటున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంక్ లలో అందించే సేవలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలని, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, ఆర్బీఐ ఏజీఎం రాములు సబావత్, నాబార్డ్ డీడీఎం దిలీప్, యూబీఐ ఏజీఎం సురేష్ కుమార్, టీజీబీ ఆర్ ఎం రాజ నరేంద్ర, డీఆర్డీఓ గీత, డీ వీ హెచ్ ఓ రవీందర్ రెడ్డి, డీ ఏ ఓ అఫ్జల్ బేగం, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గతంలో వేములవాడ ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఏసీబీ వలలో..

**- బెల్లం వ్యాపారుల నుండి వసూళ్లు చేసిన ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్....**

**- సోదాల్లో రూ. 20 లక్షల నగదు సీజ్..**




**వేములవాడ/ ప్రజాదివాస్ మార్చి 18** గతంలో వేములవాడ ప్రొహిబిషన్ ఛ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ (౹ానూ)గా పనిచేసిన ప్రస్తుత కరీంనగర్ అర్బన్ ఇన్‌స్పెక్టర్ గుండెటి రాము (ూూ-1) అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో భాగంగా ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాల్లో రాముతో పాటు అతనికి సహకరించిన జగిత్యాల జిల్లా మల్యాల మండలం ఓబులాపూర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు జక్కని వేణు (ూూ-2)ను కూడా అదుపులోకి తీసుకున్నారు. వేములవాడలో పనిచేసిన సమయంలో ఒక బెల్లం వ్యాపారి నుండి జక్కని వేణు ద్వారా రాము క్రమం తప్పకుండా లంచాలు వసూలు చేసినట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది. ఈ అక్రమ లావాదేవీల కోసం 2022 నుండి 2024 వరకు డిజిటల్ యూపీఐ (ఖూ×) మార్గాలను ఎంచుకోవడం గమనార్హం. ఉపాధ్యాయుడు వేణు తన వ్యక్తిగత ఎస్‌బీఐ మరియు యూబీఐ ఖాతాలను బినామీగా వాడుతూ, ఆ నగదును రాము మరియు అతని తండ్రి ఖాతాలకు మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఇన్‌స్పెక్టర్ రాము నివాసంలో జరిపిన సోదాల్లో లెక్కచూపని 20 లక్షల రూపాయల నగదును ఏసీబీ సీజ్ చేసింది. ప్రస్తుతం నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసుపై లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

# కరీంనగర్‌లో విషాద ఘటన..

# టూ టౌన్ ఎస్సై భార్య ఆత్మహత్య

**కరీంనగర్ / ప్రజాదివాస్ మార్చి 18** కరీంనగర్ టూ టౌన్?లో ఎస్సైగా పనిచేస్తున్న చంద్రశేఖర్ ఇంట్లో విషాద ఘటన జరిగింది. చంద్రశేఖర్ భార్య కరీంనగర్?లోని ఇంటిలో ఆత్మహత్య చేసుకుని చనిపోయింది. మృతురాలి పేరు దివ్య. వీరికి ఇద్దరు కుమారులు. గన్నేరు పప్పు దంచుకుని తాగడంతో ఆమెను కుటుంబ సభ్యులు మంగళవారం ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆమె చనిపోయింది. మృతదేహాన్ని కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుందని చెబుతున్నప్పటికీ పోలీసులు ఇంకా నిర్ధారించలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## వేములవాడ: రంజాన్ పండుగ వేళ శాంతి భద్రతలపై పోలీసుల నిఘా: ముస్లిం మత పెద్దలతో భేటీ

**ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలి: శ్రీనివాసులు, సీఐ వీర ప్రసాద్**



**వేములవాడ/ ప్రజాదివాస్ మార్చి 18** రాబోయే రంజాన్ పండుగను పురస్కరించుకుని శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్డీపీఓ (౹ాణూూ) శ్రీనివాసులు, సీఐ వీర ప్రసాద్, ఎస్ఐ ఎల్ల గౌడ్ హాజరై పండుగ ఏర్పాట్లు మరియు భద్రతా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రంజాన్ పండుగను అందరూ సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. పండుగ వేళ ఎటువంటి అపోహలకు, వివాదాలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకోవాలని కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ పండుగ నిర్వహణలో పోలీసులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మత పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితుల వద్దకే ఆన్సైట్ ఎఫ్ఐఆర్ ద్వారా కేసుల నమోదు.

## సంఘటనా స్థలంలోనే ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్

**జిల్లాలో ఇప్పటివరకు 12 కేసులు నమోదు: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.ఐపీఎస్.**



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ప్రజా దివాస్ మార్చి 18**

ప్రజలకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ కీలక ముందడుగు వేసిందని జిల్లా ఎస్పీ తెలిపారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు కొన్ని ప్రత్యేక నేరాల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేసే "ఆన్సైట్ ఎఫ్ఐఆర్" విధానాన్ని జిల్లా వ్యాప్తశీగా అమలు చేస్తున్నామన్నారు. నేరం జరిగిన తరువాత శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్న బాధితులకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లడం ఒక భారంగా మారకూడదనే ఉద్దేశంతో ఈ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ విధానం అమలులో ఉందని తెలిపారు. ఇప్పటికే ఈ విధానం ద్వారా జిల్లాలో 12 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుల వద్ద నుంచే ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదుదారులు డయల్ 100కు కాల్ చేసినా, నేరుగా సమాచారం ఇచ్చినా వెంటనే స్పందించి ట్యాబ్‌ల ద్వారా ఆన్లైన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. రోడ్డు ప్రమాదాలు, గొడవలు వంటి ఘటనల్లో గాయపడిన వారికి తక్షణ వైద్యసాయం అందిస్తూ ఆసుపత్రికి తరలిస్తారు. ఈ ఆన్సైట్ ఎఫ్ఐఆర్ విధానం ద్వారా రోడ్డు ప్రమాదాలు, గొడవలు, దొంగతనాలు, భార్యాభర్తల వివాదాలు, వేధింపులు, అనుమానాస్పద మృతులు వంటి కేసులను సంఘటనా స్థలంలోనే తక్షణం నమోదు చేసే అవకాశం కలుగుతుంది. ఈ విధానం ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందించడమే కాకుండా, పోలీస్ సేవలపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.

# హన్మాజీపేట నక్క వాగు ఇసుక రీచ్ తో భూగర్భ జలాలు అడుగంటుతాయి: రైతన్నలు

**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసమే ఇసుక తరలింపు: వేములవాడ రూరల్ ఎంఆర్ఓ అబుబాకర్**

**- రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటాం**



**వేములవాడ /ప్రజాదివాస్ మార్చి 18** వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట సమీపంలోని నక్క వాగు వద్ద బుధవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ నుంచి ఇసుక తరలింపు వల్ల రాబోయే వేసవి కాలంలో భూగర్భ జలాలు తగ్గి, పంటలకు నీటి ఎద్దడి ఏర్పడవచ్చని స్థానిక రైతులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను కాసేపు నిలిపివేసి అధికారులకు తమ గోడును వివరించారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి వారిని సముదాయించారు. ఈ విషయంపై వేములవాడ రూరల్ ఎంఆర్ఓ అబుబకర్ వివరణ కోరగా.. ప్రభుత్వం ఈ రీచ్‌లను కేవలం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద నిర్మిస్తున్న ఇళ్ల అవసరాల కోసమే ఏర్పాటు చేసిందని స్పష్టం చేశారు. స్థానిక రైతులకు గానీ, గ్రామస్తులకు గానీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ఇసుక అత్యవసరమని, ఈ విషయంలో ప్రజలందరూ సహకరించాలని కోరారు. రైతుల విన్నపాన్ని పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో సమస్యలు లేకుండా చూస్తామని అధికారులు వెల్లడించారు.

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక TGTEL/25/A0827 గురువారం19, మార్చి 2026

# హై స్కూల్ విద్యార్థులు ముందస్తుగా ఉగాది వేడుకలు



**ముస్తాబాద్ /మార్చ్ 18 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో ముందస్తుగా ఉగాది వేడుకలను విద్యార్థి విద్యార్థులు స్వయంగా ఉగాది పచ్చడి తయారు చేసి వితరణ చేయడం జరిగింది . ఈ సందర్భంగా విద్యార్థులకు బాల కవి సమ్మేళనం డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# పలు ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ రజిత




**ముస్తాబాద్ / మార్చ్ 18 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం తనిఖీల లో భాగంగా ఎల్లారెడ్డి పేట మండలంలోని బొప్పాపూర్, ఉప కేంద్రాలను , గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను మరియు ముస్తాబాద్ మండలంలోని పోతుగల్లు ప్రా థమిక ఆరోగ్య కేంద్రం ను వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం తనిఖీ నిర్వహిం చినారు. ఈ తనిఖీలలో వ్యాక్సిన్ నిలువల వ్యాక్సిన్ క్యారియర్ను శీతలీకరణ పరిశీలించి, టీకా ఇచ్చిన వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాల్సిందిగా సూచిస్తూ, ఉపకేంద్ర పరిధిలో గల 0-5 సంవత్సరాల పిల్లలకు సరైన కాలంలో టీకాలు ఇప్పించవలసిందిగా మరియు కేంద్ర ఆరోగ్య పథకాల నిర్దేశిత లక్ష్యాలు సాధించవలసిందిగా వైద్య సిబ్బందికి దిశా నిర్దేశించినారు.అనంతరం జిల్లా కలెక్టర్ గాంభీరావు పేట పర్యటనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ పాల్గొన్నారు

# అడవి మంటలను చల్లార్చిన డి.ఎస్.పి పోలీస్ సిబ్బంది



**ముస్తాబాద్/ మార్చ్ 18 ప్రజా దివాస్**రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీసుల మానవత్వం మరోసారి వెలుగుచూసింది...అప్రమత్తంగా స్పందించి అడవిని, అందులోని మూగజీవులకు ఇబ్బందులు కాకుండా అడవిలో మంటలను చల్లార్చి కాపాడిన సంఘటన సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి సిబ్బందిముస్తాబాద్ మండలం చిప్పలపల్లి అడవిలో ఆకతాయిలు అంటించిన మంటలు వేగంగా వ్యాపిస్తున్న సమయంలో... అదే దారిలో కేసు విచారణకు వెళ్తున్న సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్ర చారి మంటలను గమనించారు...క్షణం ఆలస్యం చేయకుండా తన సిబ్బందితో కలిసి మంటల మధ్యకే దూసుకెళ్లిన పోలీసులు... ఎలాంటి భయాందోళనలు లేకుండా అగ్నిజ్వాలలను అదుపులోకి తెచ్చారు... భారీ ప్రమాదాన్ని ముందుగానే అడ్డుకున్నారు...అడవిలో నివసించే మూగజీవులు, చిన్న ప్రాణులు మంటల్లో కాలిపోకుండా కాపాడిన పోలీసుల ఈ సందర్భంగా పలువురు ప్రజలు మానవత్వమున్న అధికారులుగా పోలీసులు మంటలను చల్లార్చిన సందర్భంగా ప్రజలు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు




# వేములవాడ రూరల్: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో లింగంపల్లిలో అభివృద్ధి పనులు: సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి

**-రూ. 10 లక్షలతో మహిళా భవనానికి భూమి పూజ..**

**ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు**

**- లింగంపల్లిలో మహిళా సంక్షేమానికి పెద్దపీట: సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి**





**వేములవాడ రూరల్ /ప్రజాదివాస్ మార్చి 18** వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ మరియు సహకారంతో లింగంపల్లి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం లింగంపల్లిలో రూ. 10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న మహిళా సంఘ భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో మహిళా సంఘాల బలోపేతానికి, వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి శాశ్వత భవనం ఉండాలన్న విన్నపానికి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసిన ఆది శ్రీనివాస్ కు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కేవలం మహిళా భవనమే కాకుండా, గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే నిరంతరం సహకరిస్తున్నారని పేర్కొన్నారు.అనంతరం మహిళా సంక్షేమం గురించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీ పథకం ద్వారా ఆర్థిక వెసులుబాటు కల్పిస్తోందని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి మహిళా సంఘం సభ్యురాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. మహిళా శక్తిని గౌరవిస్తూ వారి కోసం ప్రత్యేక భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కామారపు జలపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెరుకు శంకర్, వార్డు సభ్యులు నేదురి సరిత, కంటే వెంకటేష్, ఆకుల సునీత, మంతి మల్లవ్వ, ఆది జలంధర్, మహంకాళి సువర్ణ పాల్గొన్నారు. అలాగే సి.ఎ. లింగంపల్లి లత, వి.ఓ. సంఘం అధ్యక్షురాలు అక్కినపల్లి జ్యోతి రాణి, సి.సి. ఎల్లయ్య మరియు గ్రామ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేములవాడ సుందరీకరణలో మరో అడుగు: రూ. 46 లక్షలతో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో రోడ్డు విస్తరణ పనులకు మార్గం సుగమం**

**బ్రిడ్జి నుండి టెంపుల్ వరకు కొత్త వెలుగులు:**

**11 మీటర్ల ఎత్తైన విద్యుత్ పోల్స్ ప్రారంభం**

**వేములవాడను మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతాం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**





**వేములవాడ/ ప్రజాదివాస్ మార్చి 18** రాజన్న క్షేత్రమైన వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, భక్తులకు మరియు స్థానికులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. బుధవారం పట్టణంలోని బ్రిడ్జి నుండి ఆలయం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా, సుమారు 46 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 11 మీటర్ల ఎత్తు గల విద్యుత్ స్తంభాల పనులను ఆయన వైస్ చైర్మన్ నరాల శేఖర్ మరియు కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో వేములవాడ పట్టణ రూపురేఖలు మారుతున్నాయని పేర్కొన్నారు. గతంలో రోడ్డు మధ్యలో ఉన్న పాత విద్యుత్ స్తంభాల వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలగడమే కాకుండా, రోడ్డు విస్తరణ పనులకు ఆటంకంగా మారాయని వివరించారు. ఈ సమస్యను గుర్తించి, అత్యాధునికమైన 11 మీటర్ల ఎత్తైన నూతన స్తంభాలను మంజూరు చేయించామని, దీనివల్ల భవిష్యత్తులో విద్యుత్ లైన్ల నిర్వహణ సులభతరం కావడమే కాకుండా పట్టణ సుందరీకరణ పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరితగతిన రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేసి, వేములవాడను ఒక మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సెస్ సిబ్బంది, పట్టణ కౌన్సిలర్లు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 49 మంది మందు బాబులకు జరిమానాలు..

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు,తస్మాత్ జాగ్రత్త.**

**- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్.**

-వేములవాడ/ ప్రజాదివాస్ మార్చి18

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే ఆదేశాల మేరకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 49 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు ఈరోజు కోర్టులో ప్రవేశపెట్టగా 35 మందికి 2000 రూపాయల జరిమాన,14 మందికి 4000 రూపాయల జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా సి.ఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ...

ప్రతి రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ముస్లింలకు ఈద్ కా తోపా అందించిన ఎమ్మార్వో

**ముస్తాబాద్/ మార్చ్ 18 ప్రజా దివాస్** ముస్తాబాద్ మండల రెవెన్యూ అధికారి రామచంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈద్ కా తోఫా కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి నామాపూర్ సర్పంచ్ మాదాసు అనిల్ మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తాళ్ళ విజయ్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం మత సామరస్యంతో కూడిన ప్రశాంతమైన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతుంది ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి వారి జీవితంలో జరిగే పండగను ఘనంగా నిర్వహించుకునేలా చేస్తూ ఈనాడు ముస్లిం సోదరి సోదరులకు ఈద్ కా తోఫా కార్యక్రమం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ముస్లిం మైనార్టీ సోదరులు సోదరీమణులు మాజీ మండల కో ఆప్షన్ షాదుల్ పాప ముస్లిం మత పెద్దలు బద్దిపడిగా అనిల్ రెడ్డి కస్తూరి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

